ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 22.12.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కువైట్ నగరంలో ఆ దేశ నాయకులతో చర్చలు జరుపుతారు.

2. నూతనంగా ఎన్నికైన మహారాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిత్వ శాఖలను కేటాయించారు.

3. 69వ అతి విశిష్ట రైలు సేవా అవార్డు 2024ను - 101 మంది ఉద్యోగులు, అధికారులకు - కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రదానం చేశారు.

4. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఈరోజు జరుగుతున్న అండర్- 19 మహిళల టీ 20 ఆసియా కప్‌లో ఫైనల్లో భారత్ - బంగ్లాదేశ్‌తో తలపడుతోంది.

**PM – KUWAIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కువైట్ నగరంలో ఆ దేశ నాయకులతో చర్చలు జరుపుతారు. మోదీ బయాన్ ప్యాలెస్‌లో సాదర సత్కారం అందుకున్న తర్వాత కువైట్ ఎమిర్ తోను, కువైట్ యువరాజు తోను వేర్వేరు గా సమావేశం అవుతారు. కువైట్ ప్రధాన మంత్రితో కూడా నరేంద్రమోదీ ప్రతినిధి స్థాయి చర్చలు జరుపు తారు. 43 ఏళ్ల విరామం తర్వాత కువైట్‌కు భారత ప్రధాని చేస్తు న్న మొదటి పర్యటన ఇది. కువైట్ ఎమిర్ - షేక్ మెషల్ అల్-అహ్మద్ అల్-జాబే అల్-సబాహ్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి కువైట్‌ను సందర్శిస్తున్నారు. నిన్న, కువైట్ నగరంలో జరిగిన ప్రత్యేక 'హలా మోడీ ' కార్యక్రమంలో మో దీ ప్రవాస భారతీయులను ఉద్దే శించి ప్రసంగించారు. కువైట్ అభివృద్ధికి , భారత్-కువైట్ సంబంధాలను పెంపొందించడానికి భారతీయ సమాజం చేస్తున్న కృషి, సహకారాన్ని మోదీ ప్రశంసించారు.

వచ్చే నెలలో జరగనున్న ప్రవాసీ భారతీయ దివస్ , మహా కుంభమేళా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా ప్రవాస భారతీయులను మోదీ ఆహ్వానించారు. ప్రపంచ నైపుణ్యాల కేంద్రంగా అవతరించే శక్తి భారతదేశానికి ఉందని అన్నారు. భారత్ తన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రపంచ దేశాల అవసరాల నిమిత్తం వినియోగిస్తోందని అన్నారు. కువైట్ లోని మినా అబ్దుల్లా ప్రాంతంలోని లేబర్ క్యాంపును సందర్శించిన సందర్భంగా ప్రధాన మంత్రి భారతీయ కార్మికుల బృందంతో సంభాషించారు. లేబర్ క్యాంపులో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన దాదాపు 1,500 మంది భారతీయ పౌరులు ఉన్నారు. గత 10 సంవత్సరాలుగా భారత ప్రభుత్వం ప్రారంభించిన వివిధ సంక్షేమ పథకాల గురించి వారితో చర్చించారు. మోదీ లేబర్ క్యాంపును సందర్శించడం - విదేశాలలో ఉన్న భారతీయ కార్మికుల సంక్షేమానికి ప్రధానమంత్రి ఇస్తున్న ప్రాముఖ్యతను సూచిస్తోంద ని ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది . గత కొన్ని సంవత్సరాలలో , విదేశాలలో ఉన్న భారతీయ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం E-మైగ్రేట్ పోర్టల్ , MADAD పోర్టల్, ప్రవాసీ భారతీయ బీమా యోజనను అప్‌గ్రేడ్ చేయడం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టింది. నాలుగు దశాబ్దాల క్రితం పదవీ విరమణ చేయడానికి ముందు కువైట్ , యుకె, ఇరాక్, చైనా, అర్జెంటీనా, కంబోడియాలలో పని చేసి ప్రస్తుతం కువైట్‌లో నివసిస్తున్న , మాజీ ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారి 101 ఏళ్ల మంగళ్ సైన్ హండాను కూడా ప్రధా నమంత్రి కలిశారు. జబర్ అల్-అహ్మద్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన 26వ అరేబియా గల్ఫ్ కప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ - కువైట్ అమిర్, యువరాజు, కువైట్ ప్రధానమంత్రితో కలిసి హాజరయ్యారు.

**NSD**

## MAHA PORTFOLIO ALLOCATION

నూతనంగా ఎన్నికైన మహారాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిత్వ శాఖలను నిన్న కేటాయించారు. హోం, ఇంధనం, చట్టం, న్యాయ శాఖ, సాధారణ పరిపాలన శాఖ, సమాచారం - ప్రచార శాఖలు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వద్ద ఉన్నాయని రాజ్‌భవన్ విడుదల చేసిన ఒక ప్రకటలో పేర్కొంది. కాగా, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే , అజిత్ పవార్ కు- పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, ప్రజాపనులు, ఆర్థిక - ప్రణాళిక , ఎక్సైజ్ శాఖలు కేటాయించారు . మహారాష్ట్ర

బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే - రెవెన్యూ మంత్రిగా, రాధాకృష్ణ విఖే-పాటిల్ - జలవనరులు - గోదావరి, కృష్ణా వ్యాలీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహిస్తారు . గిరీష్ మహాజన్ - జలవనరులు - విదర్భ, తాపీ, కొంకణ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ , విపత్తు నిర్వహణను పర్యవేక్షిస్తారు . హసన్ ముష్రిఫ్ - వైద్య విద్య మంత్రిత్వ శాఖను , చంద్రకాంత్ పాటిల్ - ఉన్నత సాంకేతిక విద్య , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లను నిర్వహిస్తారు. అదనంగా, పంకజా ముండే - పర్యావరణం, వాతావరణ మార్పు, పశుసంవర్ధక శాఖ మంత్రిగా ఉంటారు. మాణిక్‌రావు కొకటే వ్యవసాయ శాఖ నిర్వహిస్తారు. జయకుమార్ గోరేకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వంటి ఇతర శాఖలను అప్పగించారు. అదనంగా , ఆరుగురు రాష్ట్ర మంత్రులకు కూడా శాఖలు కేటాయించారు. మహారాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలకు ముందు నాగ్‌పూర్‌లో కేబినెట్ మంత్రులు, రాష్ట్ర మంత్రులతో సహా మొత్తం 39 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

**NSD**

## VAISHNAW-RAILWAY AWARD

69వ అతి విశిష్ట రైలు సేవా అవార్డు 2024ను - 101 మంది ఉద్యోగులు , అధికారులకు - కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రదానం చేశారు. ఉత్పాదకత , ఆదాయం, భద్రత చర్యల్లో మెరుగుదల , ప్రాజెక్ట్ లు పూర్తి చేయడం , క్రీడలలో మెరుగుదలకు దారితీసే ఆవిష్కరణలతో సహా వివిధ విభాగాలలో 101 మంది అవార్డులు అందుకున్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ వైష్ణవ్... గత పదేళ్లలో భారతీయ రైల్వేలు సాధించిన గణనీయమైన ప్రగతిని వివరించారు. భద్రత, నిర్వహణ, నాణ్యత, శిక్షణను పెంపొందించడంలో రైల్వే ఉద్యోగులు, అధికారులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలని ఆయన కోరారు. గత దశాబ్దంలో నిర్మాణ వేగం గణనీయంగా పెరిగిందని , గత ఏడాది 5,300 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్లను అనుసంధానం చేశామని మంత్రి తెలిపారు. కాశ్మీర్ - కన్యాకుమారి ని కలిపే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు త్వరలో పూర్తవుతుందని పేర్కొన్నారు. కొత్త పంబన్ వంతెన సిద్ధంగా ఉందని, త్వరలో దీనిని ప్రారంభిస్తామని వైష్ణవ్ తెలిపారు. సరకు రవాణా కారిడార్లు తుదిదశకు చేరుకున్నాయని కూడా వివరించారు. భారతీయ రైల్వే తన బ్రాడ్ గేజ్ నెట్‌వర్క్ ను 2025 నాటికి 100 శాతం విద్యుదీకరణను సాధించడానికి ట్రాక్‌లో ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

NSD

**CRICKET-U-19 WOMEN'S ASIA CUP**

మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఈరోజు జరుగుతున్న అండర్-19 మహిళల టీ20 ఆసియా కప్‌లో ఫైనల్లో భారత్ - బంగ్లాదేశ్‌తో తలపడు తోంది. మ్యాచ్ కొద్ది సేపటి క్రితం ప్రారంభం అయింది. నికి ప్రసాద్ నేతృత్వంలోని భారత జట్టు ఇప్పటి వరకు టోర్నీలో అజేయంగా నిలిచింది. గ్రూప్-ఎలో అగ్రస్థానంలో నిలిచిన భారత్ నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో సూపర్‌ఫోర్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. నేపాల్‌తో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. శుక్రవారం జరిగిన సూపర్ 4 మ్యాచ్‌లో భారత్ - నాలుగు వికెట్ల తేడాతో శ్రీలంకను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. మరో సూపర్ 4 మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 9 వికెట్ల తేడాతో నేపాల్‌ను ఓడించింది.

NSD

**MEA GERMANY**

జర్మనీలోని మాగ్డేబర్గ్‌మార్కెట్ లో దాడిలో ఐదుగురు మృతి చెందగా , 200 మందికి పైగా గాయపడిన దాడిని భారత్ ఖండించింది. క్రిస్మస్ మార్కెట్‌లో జరిగిన ఈ దాడి అమానుషమని - విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. మాగ్డేబర్గ్ క్రిస్మస్ మార్కెట్ దాడిలో ఏడుగురు భారతీయులు కూడా గాయపడ్డారు. ముగ్గురు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. శుక్రవారం సాయంత్రం క్రిస్మస్ కోసం రద్దీగా ఉన్న మార్కెట్‌లోకి ఒక కారు దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన జరిగింది.

NSD

**SHUKLA MP-II 22.12.2024**

**PM - KUWAIT**

Prime Minister Narendra Modi will hold talks with Kuwaiti leadership in Kuwait city today. Mr Modi will be accorded a ceremonial guard of honour at the Bayan Palace following which he will be holding separate meetings with the Emir of Kuwait and the crown Prince of Kuwait. PM Modi will also hold delegation-level talks with the Prime Minister of Kuwait. Mr

Modi arrived in Kuwait on a two-day visit to the West Asian nation, marking the first trip by an Indian Prime Minister to Kuwait in 43 years. He is visiting Kuwait at the invitation of Kuwaiti Emir Sheikh Meshal Al-Ahmad Al-Jaber Al-Sabah.

Yesterday, Mr Modi addressed a massive gathering of Indian diaspora at a special 'Hala Modi' event in Kuwait City. He lauded the hard work, achievement and contribution of the Indian community to the development of Kuwait and fostering India-Kuwait ties. Prime Minister Modi extended an invitation to diaspora members to participate in Pravasi Bharatiya Divas and Maha Kumbh Mela events to be held next month. Mr Modi outlined India's approach as a 'Vishwabandhu' (a friend to the world) and elaborated upon the country's rapid progress and transformation, especially in the fields of technology, infrastructure and sustainability. He said, India has the potential to become the world's skill capital and to achieve this, India is aligning its skill development programmes with global needs.

PM Modi also interacted with a cross-section of Indian workers during his visit to a labour camp in Mina Abdullah area of Kuwait. The labour camp has a workforce of around 1,500 Indian nationals hailing from different states of India. During the interaction, Prime Minister enquired about the well-being of Indian workers and discussed various welfare schemes initiated by the Indian government over the past 10 years. In a statement, Prime Minister's Office (PMO) said, Mr Modi's visit to the labour camp symbolises the importance Prime Minister attaches to the welfare of Indian workers abroad. In the last few years, the government has undertaken several technology-based initiatives such as E-Migrate portal, MADAD portal and upgraded Pravasi Bharatiya Bima Yojana for the welfare of Indian workers abroad.

PM Modi also met 101-year-old Mangal Sain Handa, a former Indian Foreign Service (IFS) officer, who now resides in Kuwait and had served in Kuwait, UK, Iraq, China, Argentina, and Cambodia before retiring about four decades ago.

Prime Minister also attended the opening ceremony of the 26th Arabian Gulf Cup as the chief guest at the Jaber Al-Ahmad International Stadium. Mr Modi joined the Emir, the Crown Prince, and the Prime Minister of Kuwait in witnessing the grand opening ceremony. In a press release, Ministry of External Affairs said, the event also provided an opportunity for an informal interaction of the prime minister with the leadership of Kuwait.

**IANS/CB/VINOD KUMAR/DUBAI/MAIL/0510**

**MAHA PORTFOLIO ALLOCATION**

The allocation of portfolios in the newly elected Maharashtra government was announced today. As per the release of Raj Bhavan in Mumbai, Chief Minister Devendra Fadnavis has been entrusted with Home, Energy (Excluding Renewable Energy), Law and Judiciary, General Administration Dept., Information & Publicity (and Departments/Subjects not allotted to any other Minister), whereas Deputy Chief Ministers Eknath Shinde and Ajit Pawar will handle Urban Development, Housing, Public Works (Public Enterprises), and Finance & Planning, State Excise Ministry respectively. Maharashtra BJP Chief Chandrashekhar Bawankule will be the Revenue Minister, Radhakrishna Vikhe-Patil will handle Water Resources (Godavari and Krishna Valley Development Corporation), Girish Mahajan will oversee Water Resources (Vidharbha, Tapi, Konkan Development Corporation) and Disaster Management, and Hasan Mushrif will look after the Ministry of Medical Education, whereas Chandrakant Patil has retained his Higher & Technical Education and Parliamentary Affairs Ministry. Additionally, Pankaja Munde will be the Minister for Environment and Climate Change, Animal Husbandry. Manikrao Kokate will handle Agriculture, and Jaykumar Gore has been entrusted with Rural Development and Panchayati Raj, among others. Additionally, six Ministers of State were also given portfolios. A total of 39 Ministers, including Cabinet Ministers and Ministers for State, were sworn in Nagpur ahead of the winter session of the Maharashtra legislature.

**<><><>ANKITA APTE/MUMBAI/MAIL/2211 HRS**

**SANJIO EP-I 21.12.2024**

**VAISHNAW-RAILWAY AWARD**

Union Railway and Information and Broadcasting Minister Ashwini Vaishnaw today conferred 69th Ati Vishisht Rail Seva award 2024 to 101 employees and officers for their exceptional contributions to the Indian Railways. Addressing the gathering in New Delhi, Mr. Vaishnaw highlighted the significant progress made by Indian Railways over the last ten years. He also urged Railway employees and officials to intensify their efforts threefold in enhancing safety, maintenance, quality, and training. The Minister emphasized that the construction pace has significantly increased over the last decade, with 5,300 kilometers of new railway lines added to the network last year. He noted that the ambitious project connecting Kashmir to Kanyakumari is nearing completion, promising seamless travel across the length of the country. Mr. Vaishnaw also stated that the new Pamban Bridge is ready and will be inaugurated soon. He highlighted that the freight corridors are nearing completion. The minister reaffirmed that

Indian Railways is on track to achieve 100 percent electrification of its broad gauge network by 2025. The 101 awardees have been selected across various categories, including innovation leading to improvement in productivity, revenue generation, and safety, improvement in operation, security, project completion, and sports. In addition to the individual awards, 22 Shields have been presented to the best-performing Railway Zones in various categories, recognizing their outstanding achievements and contributions to the overall performance of the Indian Railways.

**<><>PALLAVI/2032 HRS**

**SHUKLA MP-I 22.12.2024**
**MEA GERMANY**

India has condemned the horrific attack in Magdeburg, Germany, that has reportedly killed five people and injured over 200. The Ministry of External Affairs (MEA) said in a statement described the incident as the horrific and senseless attack at a Christmas market. Seven Indian nationals were also injured in Magdeburg Christmas market attack. Sources said three have been discharged from the hospital. The Indian Mission in Germany is in touch with all those injured in the attack. The incident occurred Friday evening when a car rammed into the crowded market, which was full of shoppers buying things for Christmas.

**CB/IANS/SUPARNA/MAIL/0400**

**SHUKLA MP-I 22.12.2024**

**CRICKET-U-19 WOMEN'S ASIA CUP**

In Women's Cricket, India will lock horns with Bangladesh in the final of the Under-19 Women's T20 Asia Cup at Kuala Lumpur in Malaysia today. The match is schedule to begin at 7 AM Indian Standard Time. India, led by Niki Prasad, are unbeaten in the tournament until now. After topping Group A, India also topped the points table in the Super Fours with three wins out of four matches. Their match against Nepal did not produce a result due to rain. India advanced to the final by defeating Sri Lanka by four wickets in a Super 4 match on Friday. In the other Super 4 match, Bangladesh defeated Nepal by nine wickets.

**MAYUR/NET/0404**